# విజయం బీఆర్ఎస్‌దే : ఎమ్మెల్యే మాగంటి

వెంగళరావునగర్, అక్టోబర్ 19: ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా అంతిమ విజయం బీఆర్ఎస్‌దేనని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అన్నారు. గురువారం రహ్మత్ నగర్ డివిజన్‌లోని బ్రహ్మ శంకర్ నగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్, తదితర ప్రాంతాల్లో పాదయాత్ర, ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలను కలిసి నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి పనుల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ కు విజయం చేకూర్చి పెడుతాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ అద్భుత పాలనను చూసి ప్రతిపక్షాలు కుళ్లుకుంటున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కూడా ప్రతిపక్షాలకు పరాజయం తప్పదన్నారు. తమ ప్రచారానికి ప్రజలు నుంచి అనూహ్యమైన స్పందన వస్తుందన్నారు. ప్రతిపక్షాలకు పరాజయం తప్పదన్నారు. కోట్లాది రూపాయలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నాయకులు నజీర్, నాగరాజు, కృష్ణ, పరుశురాం, ధనుజ, మన్సూర్, స్రవం తి, రాకేశ్, అరుణ్, విలియమ్స్, లక్ష్మయ్య , తదితరులు పాల్గొన్నారు.


రహ్మత్ నగర్ డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్


ఆరోగ్య నగర్‌లో ప్రచారంలో భాగంగా వృద్ధురాలిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే మాగంటి

## మహాలక్ష్మి రూపంలో అమ్మవారు ..



ఎర్రగడ్డ, అక్టోబర్ 19: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. బోరబండ స్వరాజ్‌నగర్‌లోని హరిహర క్షేత్ర దేవస్థానం ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్వాల సత్యనారాయణ రావుతో పాటు కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పూజలో పాల్గొన్నారు.

**బతుకమ్మ సంబురాలు..**

అమ్మవారి మండపాలతో పాటు వివిధ సర్కిళ్లలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. మండపాల్లో పూజల అనంతరం మహిళలు బతుకమ్మ ఆటా పాటలను మొదలు పెడుతున్నారు. రాత్రి 11 గంటల వరకు ఉత్సాహంగా దాండియా కూడా ఆడారు. బోరబండ ఆర్కేనగర్, బంజారానగర్, సైట్–3 తదితర ప్రాంతాలు బతుకమ్మ సందర్భంగా సందడిగా మారాయి. గురువారం వివిధ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## మహిళ ఉద్యోగిని పట్ల అసభ్యప్రవర్తన.. కేసు నమోదు

వెంగళరావునగర్, అక్టోబర్ 19 :వెకిలి చేష్టలకు పాల్పడుతూ మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వాచ్‌మన్‌పై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సాయినాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..వెస్ట్ శ్రీనివాస్‌నగర్ కాలనీలో మూర్తి అపార్ట్‌మెంట్‌లో మూడవ అంతస్తులో సిరీ టెక్నాలజీస్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో కూకట్‌పల్లికి చెందిన ఓ మహిళ (32) విధులు నిర్వహిస్తుంది. ఆఫీస్‌కు వెళ్లి వచ్చేటప్పుడు, మెట్ల వద్ద.. వాచ్‌మన్ కోట్ల శ్రీనివాస్ ఆమెను అటకాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అతని సెల్‌ఫోన్‌లో అసభ్యకరమైన, అశ్లీలమైన వీడియోలు చూపిస్తూ కోరిక తీర్చాలని వేధించసాగాడు. ఈ నెల 5న కార్యాలయంలోకి జొరబడి లైంగిక దాడి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో తోటి ఉద్యోగి అక్కడకి చేరుకోవడంతో శ్రీనివాస్ కత్తి చూపించి విషయం ఎవరికైనా చెప్తే చంపుతానని బెదిరించి అక్కడనుంచి జారుకున్నాడు. శ్రీనివాస్‌తో పాటు అతని కుమారుడు కోట్ల నరేంద్ర కూడా వారిని దూషించాడు. దీంతో ఈ నెల 6న కార్యాలయానికి తాళాలు వేయడంతో సిరీ టెక్నాలజీస్ నిర్వాహకుడు రమేశ్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



రహ్మత్ నగర్ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పలువురు యవకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

## ఓటర్లకు అసౌకర్యం కలుగకుండా చర్యలు

జూబ్లీహిల్స్,అక్టోబర్19: పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్లకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని సికింద్రాబాద్ ఆర్డీఓ, జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ టి.రవి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 329 పోలింగ్ బూత్‌లలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. గురువారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, డీఎంసీ సేవా ఎస్లావత్‌తో కలిసి బోరబండ, ఎల్లారెడ్డిగూడ డివిజన్‌లలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్, ఏఈ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం.. మందుల పంపిణీ

ఎర్రగడ్డ, అక్టోబర్ 19: ఎనిమిదవ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (హైదరాబాద్) సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్ కాలనీలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక సాయిజాస్మిన్ హైస్కూల్ ఆవరణలో జరిగిన ఈ శిబిరంలో రాజీవ్‌నగర్‌తో పాటు పరిసర కాలనీలకు చెందినవారు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇండియన్ మెడికల్ హెరిటేజ్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ నేతృత్వంలో సుమారు 100 మందికి వైద్య పరీక్షలు జరిపి మందులను ఉచితంగా అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఎర్రగడ్డకు చెందిన నేషనల్ యునానీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారు సమకూర్చిన ఔషధ మొక్కలను కాలనీ వాసులతో పాటు సాయిజాస్మిన్ పాఠశాల విద్యార్థులు, సిబ్బందికి పంపిణీ చేశారు. మొక్కలను సమకూర్చిన రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులను డాక్టర్ జీపీ ప్రసాద్ అభినందించారు. వైద్య శిబిరంలో డాక్టర్ క్రిస్ ఆంథోని, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ లోకసాయి కిరీటి తదితరులు సేవలను అందించగా.. సాయిజాస్మిన్ స్కూల్ చైర్మన్, జగన్నాథం, ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి, శ్రీనివాసరావు, రవిబాబులు సహకారం, పర్యవేక్షణ అందించారు.



ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్


ఆయుర్వేద మొక్కలను పంపిణీ చేసిన దృశ్యం

## వేగంగా ఎన్నికల ఏర్పాట్లు

జూబ్లీహిల్స్,అక్టోబర్ 19 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో 329 పోలింగ్ స్టేషన్‌లలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించిన అధికారులు ఎన్నికల తుది ప్రక్రియకు వేదికగా నిలిచే డీఆర్‌సీ సెంటర్‌పై దృష్టి సారించారు. ఇందులో భాగంగా యూసుఫ్‌గూడ కోట్లవిజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ రిసీవింగ్ సెంటర్ (డీఆర్‌సీ) లో పనులలు ముమ్మరం చేస్తున్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రంగా కూడా ఉండనున్న కేవీబీఆర్ స్టేడియంలో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ పనులు చేపడుతున్నారు. ఆయా ప నులను ఈఈ రాజ్‌కుమార్.. డిప్యూటీ ఈఈ పరిశీలించారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్దపీట

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

వెంగళరావునగర్, అక్టోబర్ 19 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్ద పీట వేశామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపినాథ్ అన్నారు. గురువారం మధురానగర్ లో జరిగిన బతుకమ్మ సంబురాలకు టీవీ సీరియల్ నటి విష్ణు ప్రియతో కలిసి ఆయన వేడుకల్లో పాల్గొన్నారు. ఆడపడుచులతో కలిసి ఆయన బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాటాడ్లుతూ..బతుకమ్మ పర్వదినాన్ని రాష్ట్ర పండుగగా తమ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఆడబిడ్డల్ని కడుపులో పెట్టుకుని ప్రభుత్వం చూసుకుంటుందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆడబిడ్డలకు చీరలను ప్రభుత్వం కానుకగా ఇస్తుందని అన్నారు. నటి విష్ణు ప్రియ బతుకమ్మ సంబురాల్లో ఆడపడుచులతో కలిసి ఆడిపాడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్య రావు, సుగుణ, పద్మావతి, నిర్మల, సుష్మా, చంద్రావతి ,తదితరులు పాల్గొన్నారు.


మధురానగర్‌లో జరిగిన బతుకమ్మ సంబురాలలో టీవీ సీరియల్ నటి విష్ణు ప్రియ, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

**IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
**I.A No. 1 OF 2023**
**IN**
**C.R.P. No. 2611 of 2019**

**Between:**
K.Chandra Sekhar Rao, S/o. Bapaiah (Died per LRs), K.S.M. Lakshmi, Wife of late K.Chandrasekhar Rao, Aged about 90 years, R/o. 16-2-SR/G1-5D, Srila Park Pride, Metro Water Works Road, Hydernagar, Hyderabad-500 049. *...Petitioners*

And

1. G.Suryanarayana Raju, S/o. Somaraju, R/o. I.Bheemavaram (V), West Godavari District, Andhra Pradesh.
2. K.S.N. Raju, S/o. late K.S.N. Raju, R/o. Bheemavaram (V), West Godavari District, Andhra Pradesh.
3. Kothapalli Krishnas Murthy, S/o. K. Satyanarayana, Age: Not known, R/o. 31-4-14, Andhra Bank Street, Vijayawada, Krishna District, Andhra Pradesh.
4. Smt. Tatineni Annapurna, W/o. late Prakash Rao, Age: Not known, R/o. Suryaraopet, Vijayawada, Krishna District, Andhra Pradesh.
5. Tatineni Venkata Subba Rao, S/o. Rangaiah, R/o. Kapileswarapuram, Pamidimukkala Mandal, Via Vyuru, Krishna District, Andhra Pradesh.
6. Smt. U.K. Durgamma, W/o. late Suryaprakash Rao, R/o. 6-5-240/5, Sharadadevi Street, Premnagar, Hyderabad, Telangana.
7. Smt. Sreeram Jayadevi, W/o. Sree Rama Rao, R/o. Plot No. 4, Laxminagar, Hyderabad, Telangana.
8. Ramayanam Chinna Gurumurthy, S/o. Chinnaiah, R/o. H.No. 7-1-388/P/42, Laxminagar, Saifabad, Hyderabad, Telangana.
9. Smt. Atluri Annapurna, W/o. Sesha Rao, R/o. Plot No. E-106, Maruthinagar, Hyderabad, Telangana.
10. Smt. Avimeni Nirmla Rani, W/o. Ramanjaneya Chowdhary, R/o. Plot No. E-106, Maruthinagar, Hyderabad, Telangana.
11. Atluri Venkateshwara Rao, S/o. Venkata Kotaiah, R/o. D.No. 67-8-21, Nellorivari Veedi, Patamata, Vijayawada, Andhra Pradesh.
12. A.Srinivas Rao, S/o. Venkata Kotaiah, C/o. P.C. Purnachander Rao, R/o. Plot No. 10, Venugopalnagar, Guntur District, Andhra Pradesh.
13. Smt. Paruchuri Rani Prameela, W/o. Ramalingeshwara Rao, R/o. Majoru Village, Pamidimukkala Mandal, Via Vyuru, Krishna District, Andhra Pradesh.
14. Bodepudi Veerabhadra Rao, S/o. Koteshwara Rao, Andhra Bank Street, Gandhinagar, Vijayawada, Krishna District, Andhra Pradesh.
15. M. Kamala Devi, W/o. Balaiah, Age: Not known, R/o. 8-3-231/A/1/87, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad, Telangana-500 045.
16. Vasireddy Harsha Latha, W/o. Srinivas Rao, Age: Not known, R/o. H.No.8-3-231/A/1/87, Ground Floor, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad-500 045.

*...Respondents*

Take notice that the petitioner Smt.K.S.M.Lakshmi filed the above Civil Revision Petition questioning the orders of the Revenue Divisional Officer, East Division, Rangareddy District, Now Malkajgiri Division, Medchal-Malkajgiri District, in File No. J/718/1994, dt.16.09.1994 and also the orders of the Joint Collector, Medchal-Malkajgiri District, in File No. F1/1188/2006, Dt. 09-09-2019 (Old file No. F1/4750/2001, Dt. 29-06-2004). The Hon'ble High Court vide orders Dt. 06-10-2023, IA 1 of 2023 in C.R.P. No. 2611 of 2019 permitted the petitioners to serve the notices on you by way of paper publication and posted the said Civil Revision Petition on 30-10-2023.

Hence, you are hereby requested to appear before the Hon'ble High Court either in person or through your counsel, failing which the matter will be decided on merits.

**BOTLA VENKATESWARA RAO,** Advocate
High Court of Judicature at Hyderabad
Flat No. 403, Krishna Squarer, Road No. 25,
Alkapur Township, Near Mahatma Gandhi Park,
Neknampur, Hyderabad-500 075.